

# జైపాల్ రెడ్డి కృషి వల్లే హైదరాబాద్‌కు మెట్రో

## మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** దివంగత కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మంగళవారం నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ మంజూరుకు, నిధులకేటాయింపునకు ఎంతో కృషిచేశారని అన్నారు. మెట్రోరైల్ గేజ్ విషయంలో ఎన్నో ఇబ్బందులు వచ్చాయన్నారు. ముఖ్యంగా ఢిల్లీ, హైదరాబాద్, ముంబై , బెంగళూరు మెట్రోరైళ్ల గేజ్ విషయంలో రైల్వేశాఖ అనుమతులకు ఇబ్బందులు పెట్టిందన్నారు. కానీ జైపాల్‌రెడ్డి చొరవతోనే ఆ సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని అన్నారు. ముఖ్యంగా శరద్ పవార్ అధ్యక్షతన ఏర్పడిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో జైపాల్‌రెడ్డి మెట్రోరైల్ మంజూరులో వారిని ఒప్పించగలిగారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రూప్ మినిస్టర్స్ సమావేశంలో మెట్రోరైల్‌కు స్టాండర్డ్ గేజ్ నిర్ణయం పై ఒప్పించగలిగారని చెప్పారు. అప్పట్లో జైపాల్‌రెడ్డి చాలా పట్టుదలతో మద్దతు పలకడంవల్లనే దేశంలో మెట్రో ప్రాజెక్టులు వచ్చాయని పేర్కొన్నారు.